ఆహ్వాన పత్రికలో ప్రొటోకాల్ పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికలో ప్రొటోకాల్ పాటించాలని మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్వాన పత్రికలో ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి పేరు ఆహ్వాన పత్రికలో లేదని, ప్రొటోకాల్ ప్రకారం ఆయన పేరు ఆహ్వాన పత్రికలో వేసి ప్రచురించాలని వారు కోరారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతి కుమార్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు చింతల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి నాయకులు సిరపరపు బంగారు రాజు, నివాస ప్రాంతాల కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, నీలపాల సూరిబాబు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో నోటు పుస్తకం

- అధిక ధరలకు పుస్తకాల విక్రయాలు
- రూ. వేలల్లో గుంజుతున్న వైనం
- నిర్లక్ష్యపు నీడలో విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మంచి చదువు అబ్బుతుందనే ఉద్దేశంతో మా అబ్బాయిని కాకినాడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో చేర్పించాను. ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. పుస్తకాల కోసం రూ.10 వేలు చెల్లించాలన్నారు. గతేడాది ఏడో తరగతికి రూ.8 వేలు వెచ్చించాల్సి వచ్చింది. ఇవే పుస్తకాలు బయట కొనుగోలు చేస్తే రూ.3 వేలకు మించి ఉండవని తెలిసిన ఒక పుస్తకాల షాపు యజమాని తెలిపారని దుర్గాప్రసాద్ అనే తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. మా పాప పిఠాపురంలోని ఒక ప్రైవేటు స్కూల్లో 9వ తరగతి చదువుతోంది. నోటు పుస్తకాల కోసం రూ.8 వేలు కట్టించుకున్నారు. పాఠ్యపుస్తకాలు బయట కొనుగోలు చేసుకోవాలని చెప్పారు. స్కూల్లో ఇచ్చిన నోట్ పుస్తకాలు కనీసం రూ.2 వేలు కూడా ఉండవని సూర్య ప్రకాశరావునే తండ్రి తెలిపారు. ఇలా అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాల వ్యాపారం యథేచ్ఛగా సాగిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా రూ.వేలల్లో సొమ్ములు వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులపై మోయలేని భారాలను మోపుతున్నారు. అయినా విద్యాశాఖ అధికారులు కనీసంగానైనా అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి దాపురించింది. ఈ సందర్భంగా అధికారులపై అవినీతి ఆరోపణలు కూడా తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి.

కఠిన చర్యలు తీసుకోవాలి

విద్యా హక్కు చట్టం ప్రకారం నిర్దేశించిన ధరలకే పుస్తకాలను ఆయా విద్యాసంస్థల్లో అమ్మకాలు జరపడానికి వీలుంటుంది. కానీ జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పుస్తకాల పేరుతో భారీగా దోపిడీ చేస్తున్నాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివించుకునేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుంటూ దోపిడీ చేయడం సరికాదు. విద్యాశాఖ అధికారులు ఇటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- ఎం.సూరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాకినాడ జిల్లా.



ప్రాథమిక విద్యకు వేలల్లో ఫీజులు

జిల్లాలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ప్రాథమిక విద్యకు సంవత్సరానికి రూ.50 వేల నుంచి లక్ష వరకూ ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. ఇవే కాక ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాల పేరుతో వందలు రూ.10 వేలు అదనంగా లాగుతున్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు కలిపి రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకూ ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ప్రైవేటు విద్యా సంస్థలు పాఠ్యపుస్తకాలను విక్రయించాలని నోట్ పుస్తకాలు, ఇతర వస్తువులు అమ్మరాదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నా యాజమాన్యాలు పెడ చెవినే పెడుతున్నాయి.

విద్యాహక్కు చట్టానికి తూట్లు

విద్యా హక్కు చట్టాన్ని పక్కన పెట్టి జిల్లాలో పలు ప్రయివేటు విద్యా సంస్థలు నిబంధనలను విస్మరించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల జేబులు కొల్లగొడుతున్నాయి. అదే సందర్భంలో పుస్తకాలను వారి వద్దే కొనుగోలు చేయాలని తేల్చి భారీగా ధరలు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. యథేచ్ఛగా అమ్మకాలు జరపడమే కాక నోట్ బుక్స్, షూస్, టై, యూనిఫామ్ ఇలా విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల వస్తువులూ అక్కడే కొనుగోలు చేయాలని స్పష్టం చేస్తున్నాయి. బయట కొనుగోలు చేసేవి ఇక్కడ చెల్లుబాటు కావని హెచ్చరిస్తున్నారు.

అధిక ధరలకు విక్రయాలు

ప్రభుత్వ పాఠశాలలో 1నుంచి 10వ తరగతి వారికి ఉచితంగా, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలకు తరగతుల వారీగా ప్రభుత్వం పుస్తకాల ధరలను నిర్ణయించింది. 1 నుంచి 10వ తరగతి వరకు తెలుగు మీడియంకు రూ.326 నుంచి రూ.657 వరకూ, ఇంగ్లీషు మీడియంకు రూ.280 నుంచి రూ.674 వరకూ మాత్రమే పాఠ్యపుస్తకాలను విక్రయించాల్సి ఉంది. నిర్ణయించిన ధరలకు మించి ఎక్కువ రేట్లకు అమ్మితే ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. ఫీజులు, డొనేషన్ల పేరుతో భారీగా సొమ్ములు దండుతున్నారు. బస్సు రవాణా ఛార్జీలను విడిగా వసూలు చేస్తున్నారు. అవే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు 10 నుంచి 20 శాతం అదనంగా పుస్తకాల కోసం వసూలు చేస్తున్నారు.

వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

రూ.26,409 కోట్ల రుణాలు

ప్రజాశక్తి-కాకినాడ

2025-26 వార్షిక రుణ ప్రణాళిక కింద జిల్లాలోని వివిధ ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్ల బ్యాంకు రుణాల కల్పనకు లక్ష్యం నిర్ధేశించామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశంలో నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని వివిధ రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ ఆర్థిక రంగాల వారిగా నిర్దేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను మించి రుణాలు కల్పించినందుకు బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. 2024-25లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.11,460 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యానికి గాను, రూ.13,770 కోట్లు రుణాలు కల్పించి 120.15 శాతం లక్ష్యాలను సాధించడం ముదావహమన్నారు. ఎంఎస్ఎంఇ, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.16,370 కోట్లు రుణాలు అందించే లక్ష్యాన్ని మించి రూ.18,948 కోట్లు రుణాల కల్పన ద్వారా 115.74 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో అన్ని రంగాలకు రుణాలు విరివిగా రుణాలు కల్పించి ఆర్థిక ప్రగతిలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు సహకరించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర పభుత్వాల అత్యంత ప్రాధాన్యతగా చేపట్టిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో లబ్ధిదారులకు రుణాల కల్పనలో బ్యాంకర్లు మరింత చొరవగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకూ ఈ ప్లాంట్ల ఏర్పాటుకు 2,262 దరఖాస్తులు అందగా, 1,024 ప్లాంట్లకు బ్యాంకులు రూ.20 కోట్ల 36 లక్షల మేర రుణాలు కల్పించాయన్నారు. సోలార్ యూనిట్లకు రుణాల కల్పన ప్రగతిని ప్రతివారం సమీక్షిస్తామని, తిరస్కరించే దరఖాస్తులేవైనా ఉంటే అందుకు సవివరమైన కారణాలు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 10,500 మంది మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేయగా, 8 వేల మంది రైతులు పంట రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. వీరందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తి పరిమితి మేరకు రుణాలు కల్పించాలని బ్యాంకులను కలెక్టర్ కోరారు. వ్యవసాయ డ్రోన్లను ప్రోత్సహిస్తూ వాటికి కూడా విరివిగా రుణాలు అందించాలన్నారు. స్వయం సహాయ బందాలకు నిర్ధేశించిన లక్ష్యాలను మించి బ్యాంకు రుణాలు కల్పించాలని, వాటితో పాటు విద్య, హౌసింగ్ రుణాల స్థాయిని మరింత పెంచాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు కల్పించి పశుపోషణ, మత్స్య రంగాలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, పలు బ్యాంకుల ఉన్నతాధికారులు వి.కృష్ణమాచారి, సిహెచ్ఎస్‌వి. ప్రసాద్, ఎ.రామకృష్ణ, వై.సోమునాయుడు, జి.శ్రీనివాసరావు, బి.ప్రియంవద, ఎన్.విజయకుమార్ పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటిస్తే దిగుబడి

ప్రజాశక్తి - పెద్దాపురం

రైతులు సార్వా సీజన్‌లో వ్యవసాయాధికారుల సూచనలు పాటించి అధిక పంట దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కాండ్రకోటలో రైతులతో నిర్వహించిన పొలంబడిలో ఆయన మాట్లాడారు. సార్వా సాగుకు రైతులందరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి ఏలేరు ప్రాజెక్టు ద్వారా కాలువలకు నీరు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. అధిక దిగుబడులనిచ్చే సన్న వరి రకాలు సాగు చేయాలన్నారు. మొదటి దమ్ముకు రెండో దమ్ముకు మధ్య వారం వ్యవధి ఉండాలన్నారు. మండల ఉద్యాన శాఖ అధికారి కె.సత్య శైలజ ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగుపై సబ్సిడీలను వివరించారు. మామిడి, జీడి మామిడి, జామ, పంటలలో కొమ్మ కత్తిరింపుపై అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి డాక్టర్ ఎం.భవాని బహు వార్షిక పశుగ్రాసాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పశుదాణా 50 శాతం రాయితీపై అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ స్రవంతి, ఉద్యాన సహాయకులు పి.దివ్య, రైతులు పాల్గొన్నారు.

స్కూల్ వద్ద తల్లి తండ్రుల ఆందోళన

ఉచిత సీట్ల విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి - జగ్గంపేట

కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు ఆ స్కూల్స్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. ఆర్‌టిఇ 121సి యాక్ట్ ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించే అవకాశాన్ని కల్పించింది. మండల కేంద్రమైన జగ్గంపేటలోని రెండు కార్పొరేట్ విద్యా సంస్థలు ఆ సీట్లు పొందిన విద్యార్థులను చిన్నచూపు చూస్తూ తల్లిదండ్రులను ఫీజులు కట్టమని వేధిస్తున్నారు. దీంతో విసుగెత్తిన తండ్రులు ఆ రెండు విద్యా సంస్థల వద్ద ధర్నా నిర్వహించారు. ఫ్రీ సీటు విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పాలని, పుస్తకాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన ఆర్‌టిఇ 12 1 సిలో పిల్లలకు ఈ స్కూల్లో సీటు వచ్చిందని, ఇక్కడ ఫీజులు చెల్లించకుండా చదువు చెప్పడం లేదన్నారు. మిగిలిన పిల్లలతో కాక తమ పిల్లలను వేరుగా కూర్చోబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్‌పి నాయకుడు జుత్తుక నాగేశ్వరరావు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ట్రిపుల్ ఐటికి పలువురు విద్యార్థుల ఎంపిక

ట్రిపుల్ ఐటికి పలు ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

కరప మండలంలో 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు ఎంఇఒలు బి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ తెలిపారు. దేవి శెట్టి రమ్యశ్రీ, నున్న తేజ, దుర్గ భవాని, కంచర్ల యశ్విని, కనకం సంధ్య, గండి రామలక్ష్మి, యర్రమనీడి సరస్వతీ దేవి, తలారి వీర లావణ్య, ఎస్.రేఖధనశ్రీ, ఎస్.సుధాకర్ కుమార్, ఎం.మహాలక్ష్మి, జె.నాగసాయి, ఆదిత్య హర హర సీట్లు సాధించిన వారిలో ఉన్నారు.

గొల్లప్రోలు ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఐఐఐటికి 12 మంది విద్యార్థులు ఎంపికైనట్టు ఎంఇఒలు నాయుడు వెంకటేశ్వరరావు, బి.వెంకట శివ ప్రసాద్ తెలిపారు. తోట పుష్పాంజలి, ఆకేటి కనకవల్లి, ముప్పిడిశెట్టి సుమశ్రీ, ఎస్‌డిఎస్‌వి.చక్రధర్, కోన కృష్ణార్జున, దాసం నాగేశ్వర అపర్ణ, కొసిరెడ్డి బేబీ, జిలకర జ్యోతి, గొల్లకోటి లీల, డి.సుమ, వి.అజయ్ రాజు, వి.చంద్ర మాణిక్యం సీట్లు సాధించారు.

కాజులూరు తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని వాసిరెడ్డి రామలక్ష్మి ట్రిపుల్ ఐటికి ఎంపికైందని కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మార్ని విష్ణుమూర్తి తెలిపారు. ఆమె ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్నట్టు తెలిపారు.

పిఠాపురం పట్టణంలోని బాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోని ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. ఎం.శ్రీకీర్తన, గాలంకి శ్రీసాహిత్య, పగడాల పద్మశ్రీ, చోడవరపు వైష్ణవి, రాయవరపు హారిక సీట్లు సంపాదించినట్టు ఎంఇఒ, పాఠశాల హెచ్ఎం జి.శ్యామ్‌బాబు తెలిపారు.

49వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

సమ్మె శిబిరంలో పాల్గొన్న ఇంజనీరింగ్ కార్మికులు

తమ సమస్యల పరిష్కారం కోసం ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 49వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో కార్మికులు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, నాయకులు బాసిన భద్రరావు, వాకాడ భాస్కరరావు, మలిపెద్ది భద్రరావు, కె.వెంకటరమణ, శ్రీనివాస్, అయ్యప్ప, సుంకర సత్తిరాజు, గజ్జి సతీష్, బొమ్మన రవికుమార్, జి.నాగేశ్వరరావు, పూల ప్రశాంత్, ఒ.సోనియా, పాపారావు, అరుణ్ కుమార్, ఎస్‌కె.బషీర్ పాల్గొన్నారు.

భాషతో సంస్కృతీ సంప్రదాయాల పెంపు

ప్రజాశక్తి-సామర్లకోట

కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య

వివిధ భాషల్లో ఉండే మాధుర్యం గ్రహిస్తే ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య అన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా కొత్త భాష నేర్చుకుందాం అనే కార్యక్రమంలో ముగింపు సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని తమిళ భాషపై శిక్షణ పొందిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ నవోదయ స్కూల్‌కు చెందిన ఎం.రాజ్యలక్ష్మి తమిళ భాషలో ఉండే సౌందర్యాన్ని, సౌలభ్యాన్ని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తమ పాఠశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల హెచ్ఎం సాయిరామ కృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారులకు మున్సిపల్ కమిషనర్‌కు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ పి.సుధారాణి, టీచర్లు ఎన్.హరినాథ్, బాల శైలజ, టి.పద్మావతి, లక్ష్మీ దుర్గ, బేబీరాణి, దుర్గాప్రసాద్, శివ పాల్గొన్నారు.

భూ పరీక్షతో భారీగా ఎగసిన జలాలు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

పంట పొలాల నుండి ఎగసు పడుతున్న జలాలు

ఒక కార్పొరేట్ కంపెనీ సాయిల్ టెస్టింగ్ చేయడంతో రైతుల భూములు నాశనం అయిపోతున్నాయని మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి, వాకతిప్ప, పాతఇసుకపల్లి, ఉప్పరగూడెం శివారు పొలాల్లో కొందరు కొన్ని పరికరాలతో భూమి మట్టి నమూనా చేస్తున్నారు. సుమారు 100 అడుగుల భూమి కిందకి పరికరాలు పంపి పరిశీలన చేస్తున్నారు. ఇలా పంపిన పది నిమిషాలకు ఒక్కసారిగా భారీ శబ్దంతో భూమి అంతా అదిరి ఆ ప్రాంతమంతా మట్టి నీళ్లతో కొబ్బరి చెట్టు పొడుగున నీరు ఉబిచి వస్తోంది. ఈ శబ్దానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ పరిశీలనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని వారు చెబుతున్నారు.

నవర హైస్కూల్‌లో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

నవర గ్రామంలోని హైస్కూల్‌ను ఎంఇఒ పి.పుల్లయ్య మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను, ఉపాధ్యాయుల పని తీరును ఆయన ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి సేవలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రతి నెలా పౌరహక్కుల దినోత్సవం జరపాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

దళితుల నివాస గ్రామాలలో ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు మంగళవారం తహశీల్దార్ పి.త్రినాథరావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లోని దళితుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంలో పాటు అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం గతంలో నిర్వహించేవారని, ఇటీవల ఈ సమావేశాలు జరగడం లేదని తెలిపారు. ఇక నుంచైనా ప్రతినెలా 30 వ తేదీన సమావేశాలు నిర్వహించి రెవెన్యూ, పోలీసు అధికారులు కుల వివక్ష, అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు విప్పర్తి శ్రీనివాసరావు, పులపకూర గోపాలకృష్ణ, నాయకులు దుప్పి అదృష్టదీపుడు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన కంపోస్ట్ పిట్స్, పారంపాండ్స్, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం ఎపిడి భాను ప్రకాష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సుధీర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని 23 గ్రామాల్లో 2,300 కంపోస్టు పిట్స్ మంజూరు కాగా ఇప్పటివరకు 800 మాత్రమే పూర్తయ్యాయన్నారు. 75 పారం పాండ్స్ మంజూరు కాగా 43 మాత్రమే పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జెఇ వి.సతీష్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్స్ వై.బాపూజీ, ఎ.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాధ్య ఓల్డేజ్ హోమ్ ప్రారంభం

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలో స్థానిక బొజ్జా వారి తోటలో సాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాధ్య ఓల్డేజ్ హోమ్‌ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కలిగి ఉండడం గొప్పదని, కానీ నిర్వహించడం చాలా బాధ్యతతో కూడుకున్నదన్నారు. సాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కన్నబత్తులు అనిల్ కుమార్ తను ఉద్యోగం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఓల్డేజ్ హోమ్ కూడా నిర్వహించడం ఆనందదాయకమన్నారు.

నాడు-నేడు పనుల అవినీతిపై విచారణ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ జగన్నాథపురం శివారు ముత్తానగర్‌లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ హైస్కూల్లో 'నాడు-నేడు' పనుల్లో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలపై విద్యాశాఖ ఇంజినీరింగ్ అధికారులు సోమవారం విచారణ జరిపారు. రూ.2.5 కోట్లకు పైగా బడ్జెట్ అంచనాలతో ఇక్కడ పనులు చేపట్టగా, అవి అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఈ హైస్కూల్లో 2022-23, 2023-24లో 'మన బడి నాడు-నేడు'లో భాగంగా రూ.2.93 కోట్లతో పనులు చేపట్టారు. మూడు అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, స్టేజ్, ఫుట్‌పాత్‌ల నిర్మాణాలు చేపట్టారు. వీటిలో కొన్ని పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం నిధుల కొరత అని అప్పటి హెచ్ఎం చెప్పారు. భారీ ఎత్తున అవినీతి జరగడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ప్రస్తుత స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆధారాలు చూపుతోంది. దీనిపై కలెక్టర్, విద్యాశాఖ అధికారులకు కమిటీ ఫిర్యాదు చేసింది. దీంతో అధికారులు విచారణ చేపట్టారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్ఎం రమణమూర్తిని అధికారులు ప్రశ్నించారు. పనులకు సంబంధించిన బిల్లులు పరిశీలించారు. స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులతో విచారణ అధికారులు మాట్లాడారు. వారి నుంచి వివరాలు సేకరించారు. జరిగిన పనులను పరిశీలించి నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు.

విద్యార్థుల నిరసన

వైపు హెచ్ఎం గదిలో విచారణ జరుగుతుండగా.. బయట విద్యార్థులు బైఠాయించి నినాదాలు చేశారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలో రూ.లక్షలు వెచ్చించినా అదనపు గదులు అసంపూర్తిగానే ఉన్నాయని, ఆవరణ పల్లంగా ఉందని వాపోయారు. విచారణ అధికారుల హామీ మేరకు వారు నిరసన విరమించారు. పాఠశాలకు కేటాయించిన నాడు-నేడు నిధులను మౌలిక వసతుల కల్పనకు వాటిని ఖర్చు చేయాలని సిపిఎం నాయకులు సిహెచ్.అజయ్‌కుమార్, తొట్టిపూడి రాజా డిమాండ్ చేశారు. నాడు - నేడు బడ్జెట్లో కేటాయించిన రూ.లక్షల నిధులు దుర్వినియోగం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. పేరుగాంచిన ఉన్నత పాఠశాలలో ఆరోపణలు రావడంతో ప్రజల్లో విశ్వాసం పోతుందన్నారు.

సచివాలయ ఉద్యోగుల నిరసన

సొంత మండలంలో పని చేసుకునే వెసులుబాటు, సీనియారిటీ లిస్టు, ప్రమోషన్ ఛానల్, నోషనల్ ఇంక్రిమెంట్స్ కోసం సచివాలయ ఉద్యోగులు మంగళవారం ఆందోళన చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

పిఠాపురంలో ధర్నా చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

గండేపల్లి ఇన్‌ఛార్జి ఎంపిడిఒ చంద్రరావుకు సచివాలయ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ సంఘం నాయకులు జాన్ క్రిస్టోఫర్, కె.ప్రసాద్, ఎ.దినేష్ పాల్గొన్నారు.

పిఠాపురం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ చిన్నారావుకు వినతి పత్రం అందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మహబూబ్ బాసా మాట్లాడారు. ఎన్‌విఎం.రావు, రాజు, కె.దుర్గాప్రసాద్, సురేష్, ఎన్.కాశీ విశ్వనాథ్, బి.ప్రశాంత్, ఎస్.కిరణ్, వీరలక్ష్మి, మౌనిక, వినోద్, రాజశేఖర్, రాజు, చక్రి, జెవిజప్రసాద్, పాల్గొన్నారు.

సామర్లకోట ఎంపిడిఒ కాదా హిమామహేశ్వరికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో సవివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి 216లోని పల్లిపాలెం వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో బైక్‌పై అమలాపురం వైపు వెళ్తున్న భీమవరపు బాలయోగి(45) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడి మృతి చెందాడు. మంగళవారం ఉదయం అతని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని సిఐ మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలాసాగర్ చేరుకుని పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఉన్న సిసి పుటేజ్ పరిశీలించగా వేగంగా బైక్ నడిపి, అదుపుతప్పి ప్రమాదం భారిన పడి బాలయోగి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు అమలాపురం మన్నా కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డీజిల్ ట్యాంకర్ సీజ్

ప్రజాశక్తి-తాళ్లరేవు

యానాం నుంచి డీజిల్ అక్రమంగా తరలిస్తున్న ట్యాంకర్‌ను సీజ్ చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయిల్ ట్యాంకర్ గుర్తించామన్నారు. అనకాపల్లికి చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని సుమారు 10 వేల లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి
ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేట శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మంగళవారం పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ఐ రఘునాథరావు సిబ్బందితో కలిసి గోకవరం రోడ్డులోని పోలవరం కాలువ పక్కన పేకాట శిబిరంపై దాడి చేశారని, ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10,100 నగదు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

అసభ్యకర పోస్టుల కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అవమానపరుస్తూ సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్ట్‌లు చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో ప్రధాన నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబుతో కలసి పాల్గొన్న మంత్రి పవన్ కళ్యాణ్‌ను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టును షేర్ చేసిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఉప్పలగుప్తం మండలం యానాంకు చెందిన కర్రి వెంకట సాయివర్మ, మచిలీపట్నం మండలం వలందపాలెం గ్రామానికి చెందిన పాముల రామాంజనేయులు, హైదరాబాద్ సరూర్‌నగర్ చెందిన షేక్ మహబూబ్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు.

జనసేన ఆధ్వర్యాన అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి, తుమ్మలపల్లి ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ సహకారంతో నిర్వహించిన ఈ క్యాంటీన్‌ను జనసేన కార్యకర్తలు ప్రారంభించి పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధవు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరావు, గంధం శ్రీను, సత్తి సోమరాజు, అంకం ఓమ్, కనకరాజు, గండికోట శ్రీను, శ్రీమన్నారాయణ, ముత్యాల వెంకట రాజు పాల్గొన్నారు.

గ్రామ న్యాయాలయాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -కాకినాడ రూరల్

క్షేత్రస్థాయిలో న్యాయశాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం గ్రామ న్యాయాలయాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సత్వర న్యాయాన్ని సామాన్యుని చెంతకు అందించేందుకు గ్రామ న్యాయాలయాలు దోహద పడతాయన్నారు. నిధులు, వనరులు, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని సమకూర్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. పలు రాష్ట్రాలలో ఇప్పటికే గ్రామ న్యాయాలయాలు ఏర్పడి సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసుల అందజేత

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

జులైన 9న దేశవ్యాప్త సమ్మెపై మంగళవారం ఇండియా ఫుడ్ ఎక్స్‌పోర్ట్ జీడిపిక్కల పరిశ్రమ యాజమాన్యానికి, వీరభద్ర రొయ్యల పరిశ్రమ యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందజేసినట్టు సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

బాలిక ఆచూకీ త్వరగా కనుగొనాలి

ప్రజాశక్తి-పిఠాపురం

బాలికను ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించాలని వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాకినాడ రూరల్ మండలం కరపలో రాజస్థాన్ నుంచి వచ్చి స్థిరపడిన ఒక కుటుంబంలో బాలికను పక్క ఇంట్లో ఉండే షణ్ముఖ మణికంఠ అనే యువకుడు ఈ నెల 8న తీసుకెళ్లిపోయాడని, అదే రోజు బాలిక తల్లితండ్రులు కరప పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారన్నారు. ఎస్పి బిందుమాధవ్‌కు కూడా ఈ విచేశారన్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమగ్ర విచారణ జరిపి బాలిక ఆచూకీ త్వరగా కనుగొనాలని కోరారు.

యానాం వార్తలు

కమిషనర్ ను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - యానాం

యానాం నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బుద్ధి అఖిల్‌ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఛాంబర్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. యానాంకు సంబంధించిన పలు సమస్యలను కమిషనర్‌కు వారు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి, మెల్లం చిన్నా, చెక్కల అరుణ్ కుమార్, బలగం గణేష్, వైదాడి శ్రీనివాస్, నాగిడి విజయ్ వర్మ ఉన్నారు.

అధికారులపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - యానాం

గవర్నర్‌ను సత్కరిస్తున్న ఎంఎల్ఎ అశోక్

యానాంలో అధికారుల పనితీరు, అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం, భూమిపూజ చేసిన పనులను చేపట్టడంలో కాలయాపన తదితర అంశాలను పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. మంగళవారం గవర్నర్ కైలాష్ నాథన్‌ను ఎంఎల్ఎ కలిశారు. నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఐఎఎస్ అధికారిని నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన పరిపాలనా ధికారిని కూడా ఐఎఎస్ అధికారిని నియమించాలని కోరారు. యానాంలో పెండింగ్‌లో ఉన్న ఎంపీ, ఎంఎల్ఎ నిధులకు సంబంధించిన పనులకు భూమి పూజ చేసినా పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆయా గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారని ఆయన గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రజలు నేరుగా కలవొచ్చు

ప్రజాశక్తి - యానాం

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి తనను నేరుగా కలవచ్చని మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయా పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రజలు రోజుల తరబడి ఆఫీసుకు తిరిగే పరిస్థితి లేకుండా చేస్తానన్నారు. యానాంకు సంబంధించిన ఆయా అంశాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మాదకద్రవ్యాల అనర్థాపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల అనర్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్యాల అనర్థాలు, వ్యక్తిగత భద్రత, ట్రాఫిక్ నియమాలు, ఆన్‌లైన్ సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో మోసాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐలు పూణీత్ రాజ్, కట్టా సుబ్బరాజు, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ప్రారంభించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డ్రాయింగ్‌కు సంబంధించిన సామగ్రిని ఎఎస్ఐ సూర్య ప్రకాష్ ఉచితంగా అందించారు.

26న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి గుడ్డిగూడెం ఫీడర్ పరిధిలోని పలు గ్రామాలకు ఈనెల 26దీన విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. గుడ్డిగూడెం ఫీడర్ ఆర్‌డిఎస్ఎస్ వర్క్ నిమిత్తం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. ఈ ఫీడర్ పరిదిలో ఉన్న తొక్కిరెడ్డిగూడెం, గుడ్డిగూడెం, కొవ్వూరు పాడు, కరగ పాడు, బుచ్చిపాలెం కన్జ్యూమర్స్‌కు విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. అలాగే ఆర్‌డిఎస్ఎస్ న్యూ బ్రేకర్ వర్క్ ఎరక్షన్ నిమిత్తం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు గోపాలపురం 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - దేవరపల్లి

రామన్నపాలెం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి బుచ్చయ్య పాలెం ఫీడర్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం దేవరపల్లి సెక్షన్ బుచ్చియ్యాపాలెం, అచ్చయ్యాపాలెం గ్రామాలకు బుధ వారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. వినియోగ దారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు

ఉండ్రాజవరం : తేతలి 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి తేతలి - కాల్దరి ఫీడర్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణఅప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పసలపూడి, వడ్లూరు, కాల్దరి గ్రామస్తులు సహకరించాలని కోరారు. వ్యవసాయ వినియోగ దారులకు ఉదయం 5గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

రంగు మారిన నీటిని చూపిస్తున్న మహిళలు

రక్షిత తాగునీరు అందించరూ..

ప్రజాశక్తి-తాళ్లరేవు

రక్షిత తాగునీరు అందించాలని గ్రామస్తులు మొర పెట్టుకున్నారు. కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెం చెరువు నుంచి పంచాయతీ పరిధిలోని 8 గామాలకు తాగునీరు సరఫరా అవుతోంది. తాగునీరు అపరిశుభ్రంగా ఉంటోందని, రంగు మారిన నీరు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తాగునీరు వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సురక్షితమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంగాడి శ్రీనివాస్, మహిళలు దోమ సత్యవేణి, రేకాడి రామాయమ్మ, సంగాడి అనంతలక్ష్మి, సంగాడి మంగ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత

ప్రజాశక్తి-పెద్దాపురం

జి.రాగంపేటలో మండల పరిషత్ పాఠశాలకు మంగళవారం టిడిపి నాయకుడు జలదాని సుబ్రహ్మణ్యం సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నక్కిన శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు, అడ్డూరి భాస్కరరావు, గోపాలరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైఎస్.జగన్ తన తీరును మార్చుకోవాలి

ప్రజాశక్తి -కరప

మాజీ సిఎం వైఎస్.జగన్ తన తీరును మార్చుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండారు మురళి అన్నారు. మంగళవారం పెనుగుదురులో ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఉన్న వాళ్ళు, ఉన్నత స్థానాల్లో పని చేసిన వాళ్ల మరింత బాధ్యతగా ఉండాలన్నారు. జగన్మోహన్ రెడ్డి మానవత్వం, బాధ్యత లేకుండా ప్రతి విషయాన్నీ రాజకీయం చేస్తూ తన స్వార్థానికి ఆలోచించుకుంటున్నారు తప్ప ప్రజల కోసం ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఎర్రంనీడి పద్మావతి, టి.గోవిందరాజులు, కోన వెంకటలక్ష్మి, భోగిరెడ్డి కొండబాబు, సుందర సత్తిబాబు, ఎర్రంశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ జడ్జి శ్రీలక్ష్మి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, రాజమహేంద్రవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీలక్ష్మి మంగళవారం స్థానిక సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జైలులో ఉన్న ముద్దాయిలతో మాట్లాడారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు పరిసరాలను పరిశీలించి భోజన వసతి ఇతర సౌకర్యాలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. రిమాండ్ ఖైదీలకు అవసరమైన ఉచిత న్యాయ సహకారాన్ని అందించేందుకు జైలు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ విషయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ సహకారాన్ని పొందాలన్నారు.

టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా సత్యనారాయణ

ప్రజాశక్తి-కోటనందూరు

అల్లిపూడికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నెమ్మాది సత్యనారాయణ పార్టీ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, తుని ఎంఎల్ఎ యనమల దివ్య, సీనియర్ నాయకులు గాడి రాజబాబు, బుల్లిబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సాహిత్య పీఠానికి పుస్తకాల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

విజయనగరానికి చెందిన సాగి జ్ఞానాంబ మెమోరియల్ బుక్ ట్రస్ట్ వారు పట్టణంలోని ఏనుగు లక్ష్మణ కవి సాహిత్య పీఠానికి మంగళవారం పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాలను విశాఖపట్నంకు చెందిన న్యాయవాది ఉప్పలపాటి జానకీదేవి అందజేయగా డిఎస్‌పి శ్రీహరి రాజు ద్వారా సాహిత్య పీఠం ప్రతినిధి డాక్టర్ తాటిగడప సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిగడప బాల మురళి భద్రిరాజు, తాటిగడప రసజ్ఞ వాగ్దేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన వ్యాన్

ప్రజాశక్తి- సామర్లకోట

సత్యనారాయణపురంలో ఒక వ్యాన్ మంగళవారం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మంగళవారం జరిగిన ప్రమాదంలో విద్యుత్ స్తంభం ఒక గోదాముపై వాలిపోయింది. దీంతో ఉదయం నుంచి సత్యనారాయణపురంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయినట్టు స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ స్తంభాన్ని వ్యాన్ ఢీకొట్టడంతో స్తంభం విరిగిపడగా ఆ సమయంలో విద్యుత్తు లైన్‌లో నుండి మంటలు చెలరేగినట్టు స్థానికులు తెలిపారు.

పార్డ్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని యర్న గూడెం మెయిన్ ఎలిమెంటరీ స్కూల్లో పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ నిర్వహించే బడి తరువాత విద్యా బోధన శిక్షణా తరగతులను హెచ్ఎం రామలక్ష్మి ప్రారంభించారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు బడి తరువాత విద్యా బోధన అందిస్తూ వారికి విద్యా సామగ్రి ఇస్తూ మరింత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు దశాబ్ద కాలంగా కషి చేస్తున్న పార్డ్ ఇండియా సంస్థ సేవలు అభినందనీ యమని రామలక్ష్మి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పలుచోట్ల పార్డ్ ఇండియా సంస్థ బడి తరువాత విద్యా బోధన తరగతులు నిర్వహిస్తుందని, ఇది మంచి ఫలితాలు ఇస్తుందని సంస్థ సభ్యులు సోమిశెట్టి వెంకటరావు తెలిపారు. పార్డ్ ఇండియా వ్యవస్థాపకులు బీవీ స్వామి ఈ కార్యక్రమాన్ని మరింత విస్తత పరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సుధాకర్, విష్ణు, బేతాల నాగమణి, పార్డ్ సంస్థ సభ్యులు దేవరాజు, అచ్యుతరావు, రవీంద్ర, సత్యనారాయణలు పాల్గొన్నారు.

In the Court of the IIIrd Additional District Judge at Kakinada
E.P. No. 9/2024 in O.S. No. 85/2023

Between:
Magapu Sundara Rao ...*DHr/ Plaintiff*
AND
Medisetti Mohana Sandhya ...*JDr/ Defendant*

To:
Medisetti Mohana Sandhya, W/o. Suresh, R/o. D.No. 5-184, Venkata Ramana Nagar, Indrapalem, Kakinada.

పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 09-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఆర్.గోపిమోహన్
జి.వి.వి.ఎస్.వరప్రసాద్
అడ్వకేట్స్, కాకినాడ, సెల్:9849893889

పి4కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మిషన్ 2047, పి4 కార్యక్రమాలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల జాబితాను రూపొందించాలన్నారు. సేవాభావం గల మార్గదర్శులను గుర్తించాలని, ప్రభుత్వం ఉన్నత ఆశయంతో రూపకల్పన చేసిన ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విజన్ 2047పై ప్రతి నియోజక వర్గంలోనూ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక రివ్యూ ఫార్మేట్ రూపొందించుకోవాలని, ఆ మేరకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకుని సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిఒ 57 ప్రకారం ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను నోటిఫై చేసిందని, ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు జడ్‌పి భవనంలో (పాత గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం) కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం, లాలాచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సర్టిఫికెట్ పోయినవి

పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఎస్.సి.పేట కాలనీ, డో.నెం. 6-33రు కాపురస్తులు ముప్పిడి అర్జునరావు గారి కుమార్తె **ముప్పిడి ఝాన్సీ** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క 10వ తరగతికి సంబంధించిన అనగా జిల్లా పరిషత్ హైస్కూలు, బెండపూడి (Z.P. High School, Bendapudi), Roll No.**2208123528**, ది.06-06-2022 గల 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్‌ను జిరాక్స్ నిమిత్తం ది.13-06-2025వ తేదీన మా ఇంటి నుండి బెండపూడి బస్‌స్టాండ్ దగ్గర గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా నా యొక్క 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

ముప్పిడి ఝాన్సీ
D/o. అర్జునరావు, డో.నెం.6-33, ఎస్.సి.కాలనీ, తొండంగి మండలం, కాకినాడ జిల్లా - 533406 ఆంధ్రప్రదేశ్, సెల్: 8125244052

నారుమడి, విత్తన శుద్ధిపై అవగాహన

ప్రజాశక్తి-కోటనందూరు

టిజె.నగరం, బొద్దవరం గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి కె.చంద్రశేఖర ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ వరి పంటల సాగుకు నారుమడి, విత్తనాలను ఏ రకంగా శుద్ధి చేయాలో రైతులకు వివరించారు. రసాయన ఎరువులను తగ్గించి, సేంద్రియ ఎరువులను ఉపయోగించడంతో అధిక దిగుబడులు సాధ్యమవుతుందని తెలిపారు. వరి విత్తనాలకు సుడోమోనాస్ పౌడర్‌తో విత్తనశుద్ధి చెయ్యడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, ఎఒ జగ్గ అప్పారావు, సురేష్ పాల్గొన్నారు.

NAME CHANGE

I, ALLAM ABHIRAM (New Name), S/o. Allam Satyanarayana, previously called ALLAM HOSANNA (Old Name), Resident of D.No. 2-104, Agraharam, Chollangipeta, Chollangi, Tallarevu Mandalam, East Godavari - 533461. Now changed my name from **ALLAM HOSANNA** (Old Name) to **ALLAM ABHIRAM** (New Name). Hence forth I wil be called as **ALLAM ABHIRAM** (New Name) for all purpose.

పేరు మార్పు

మల్కిపురం మండలం, లక్కవరం గ్రామానికి చెందిన మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్, S/o. వెంగల్ రావ్ అను నేను తెలియజేయునది ఏమనగా, ఇంతవరకు నా పేరును **మారుబూడి వినీత్ షాల్ రాజ్** S/o. వెంగల్ రావ్ గా పిలవబడగా ఇకపై నా పేరు **మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్** గా మార్పు చేయడమైనది. కాబట్టి యావన్మంది గమనించవలసిందిగా కోరుచున్నాను.

మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్
S/o. వెంగల్ రావ్,
డో.నెం. 1-47, లక్కవరం,
మల్కిపురం మండలం,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,

లింక్ దస్తావేజులు పోయినవి

పద్మావతి దొంతంశెట్టి, W/o. సత్యనారాయణ, డో.నెం. 46-12-7/ఎ, దానవాయిపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు 1) **1842/1944, Dt. 19-7-1944, SRO, రాజమండ్రి,** 2) **8426/1985, Dt. 14-10-1985, SRO, రాజమండ్రి,** 3) **30/1987, Dt. 8-6-1987, SRO, రాజమండ్రి,** 4) **3871/1987, Dt. 1-6-1987, SRO, రాజమండ్రి,** 5) **5857/1987, Dt. 20-7-1987, SRO, రాజమండ్రి** నెంబర్లు గల ఒరిజినల్ లింక్ దస్తావేజులు **ది. 10-6-2025వ తేదీన** నేను కవరులో పెట్టుకొని ధవళేశ్వరం బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ధవళేశ్వరం బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన పై లింక్ దస్తావేజులు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియపర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

పద్మావతి దొంతంశెట్టి
46-12-7/ఎ, దానవాయిపేట, రాజమండ్రి
తూ॥గో॥జిల్లా, సెల్: 9441149614

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల అప్పిలేట్ కమీషన్ వారి కోర్టు : విజయవాడ
I.A. No. 1401/2024 & I.A.No. 1402/2024 in F.A. No. 736/2024

బిట్వీన్ :
IFB ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిద్దార్థ మిశ్రా, L1, వేర్న ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోవా ....అప్పిలెంట్ / 4th అపోజిట్ పార్టీ
1) వస్కూరి నాగలక్ష్మి మరియు 4 ఇతరులు
టు : రెస్పాండెంట్ -2 :
వస్కూరి పూజిత తనూజ, తండ్రి : వెంకట రామయ్య, వయస్సు 18 సం॥లు, నివాసం: డోర్ నెం. 1-129/2, ఆంజనేయస్వామి గుడి దగ్గర, బి.సవరం, రాజోలు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై తెలిపిన అప్పీలు మీకు నోటీసు నిమిత్తం ది.17-7-2025న వాయిదా వున్నందున ఆ రోజున మీరు ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరు కావలయును. లేనియెడల ఈ అప్పీలు మీ పరోక్షమున తీర్మానం చేయబడునని ఈ పత్రికా ప్రకటన మూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 17-7-2025

ఉప్పులూరి ప్రకాశం,
అడ్వకేట్, విజయవాడ.
ఫోన్ : 94403 23149

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P. No. 41/2025

Between:
Nethi Mammadevi
(In the matter of minors 1. Neti Shanmukha Dhanunjaya Rammohan, 2. Nethi Venkata Sai Naga Vijay Dhanush, residents of Annavaram Village, Sankhavaram Mandal, Kakinada District) ***...Petitioner***
AND
Nill ***...Respondents***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమారులు 1. నేతి షణ్ముఖ సత్య ధనుంజయ రామ్మోహన్, 2. నేతి వెంకట సాయి నాగ విజయ్ ధనుష్ అనువారలు మైనర్లు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమె కుమారులు చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయము పైన ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల **ది. 27-6-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

SCHEDULE

East Godavari District, Presently Kakinada District, Tuni Sub Registry, Sankhavaram Mandal, Annavaram Village, nearby Door No. 6-220, Ziroyiti Wet S.No. 81/2, Plot No. 81 after dividing as plots, residential site and extent of 144.44 or 120.76 mts on western side out of 166.66 residential site situated within following empty side boundaries.

EAST: Land sold to Akasapu Naga Maleeswara Rao 50 feets. **SOUTH:** Plot No. 78 site 26 feets. **NORTH:** Plot No. 78 site 50 feet. **WEST:** 25th feets width road 26 feets.

The above boundaries 144.44 sq.yards, all easementary rights usual rights etc.,

J.S.N.G.A.RAJU
Advocate, Prathipadu
Cell: 9985065778

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A NO: 642/2022 IN O.S.No. 186/2020

Between:
సంగిసెట్టి సూరయ్య, S/o. సూర్యనారాయణ, డోర్ నెంబర్: 3-176, శ్రీరాం నగర్, అనపర్తి గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533 342. ***...వాది***
మరియు
బుద్ధవరపు శ్రీనివాస సూర్యనారాయణ (DIED) and 3 others, ***...ప్రతివాదులు***

To:
D-4: బుద్ధవరపు మంజు అంజని, D/o. బుద్ధవరపు శ్రీనివాస సూర్యనారాయణ (లేటు), డోర్ నెంబర్: 3-65, సూర్య స్ట్రీట్, ద్రాక్షారామం, రామచంద్రాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పిన్: 533262.

పై నెంబరు దావా గ్రందమునకుగాను 4వ ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్ట్ నోటిసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్ట్ నోటిసులు త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 01-07- 2025 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని శ్రీ పైన తెలిపిన కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకోనవలెను, లేనియడల సదరు పిటిషన్ ను మీకు పరోక్షంగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్ట్ వారి ఉతర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వార తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367(4)

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 91/2023

Between:
కర్రి విజయ భాస్కరరెడ్డి, S/o. బ్రహ్మారెడ్డి, డోర్ నెంబర్: 2-53/2, కోప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533346. ***...వాది***
మరియు
1. మోర్త మీరయ్య, S/o. ఈశ్వరుడు, హరిజన కాలనీ, మదిగాపేట, చర్చి ఎదురుగా, శివల గ్రామం, K.గంగవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533262
2. మోర్త ఈశ్వరుడు, S/o. మీరయ్య, హరిజన కాలనీ, మదిగాపేట, చర్చి ఎదురుగా, శివల గ్రామం, K.గంగవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ :533262 ***...ప్రతివాదులు***

పై నెంబరు దావా గ్రందమునకుగాను 1 & 2 ప్రతి వాదులు హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్ట్ సమన్స్ పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్ట్ సమన్స్ త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 01-07-2025 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని శ్రీ పైన తెలిపిన కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకోనవలెను, లేనియడల సదరు పీటిషన్ ను మీకు పరోక్షంగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్ట్ వారి ఉతర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వార తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367(4)

In the Court of the IV Addl. Civil Judge (Junior Division), Rajamahendravaram
O.S. No. 381/2024

Between:
Bank of Baroda, a Body Corporate Constituted under the Bank ing Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1970, having branches all over India including the one at Kothapalli, represented by it's Principal Officer and Branch Manager, Kumarapu Bhaskara Rao, Kothapalli, Gokavaram Mandal. ***...Plaintiff***
AND
1. Govardhanam Sita Rama Gowthami, D/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram.
2. Govardhanam S.Phaneendra Geetavani, W/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram.
3. Govardhanam Bhaskara Sarath Chandra, W/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram. ***...Defendants***

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మైలవరపు శ్రీకాంత్
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
24-6-2025 సెల్:9848061368